తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్: రత్నం నారదాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్

బుధవారం

07 మే 2025

సంపుటి : 2

సంచిక : 299

పేజీలు : 12

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad, Circulated: Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, sangareddy, Warangal, Kurnool, Kadapa, Amaravathi, Krishna


## నగరంలో మరోమారు హైడ్రా దాడులు

- గచ్చిబౌలీ సంధ్యాకన్వెన్షన్‌లో కూల్చివేతలు
- మైలార్‌దేవ్ పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు




హైదరాబాద్,**(తరంగాలు)** హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు- అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహా యంతో కూల్చివేతల పక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అను మతించలేదు. ఈ కూల్చివేతలు

- మిగతా 2లో పేజిలో

## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి





హైదరాబాద్,మే6: **(తరంగాలు)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది



- బిఆర్ఎస్ లాగా బుకాయించడం రాదు
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎదురుదాడి

2లో

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా



2లో

ఇప్పుడు న్యాయం నన్ను నిర్దోషిగా నిలిపింది
ఓబులాపురం కేసులో నిర్దోషిత్వంపై సబిత

## మేం శాంతినే కోరుకుంటున్నాం

- చర్చలు చేయాల్సి వస్తే ముందుకు వస్తాం
- కాదనుకుంటే యుద్ధానికైనా సిద్ధమే
- మరోమారు నోరు పారేసుకున్న బిలావల్



2లో

## ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

- గాలి జనార్ధన్ రెడ్డి తదితరులకు ఏడేళ్ల జైలు
- ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు
- మాజీమంతరి సబితను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు




హైదరాబాద్,మే 6**(తరంగాలు)** ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్,

- మిగతా 2లో పేజిలో



## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ

అమరావతి,మే6**(తరంగాలు)** ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు.

మిగతా 2లో

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి



మిగతా 2లో

హైదరాబాద్,**(తరంగాలు)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు.

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది

హైదరాబాద్,మే6 తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.7 వేల కోట్లు- కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించుకున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శించారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ రావు ఫొటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ




వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా

హైదరాబాద్,మే 6 ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

హైదరాబాద్,మే6: తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి

(మొదటి పేజి (తరువాయి)

బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు- వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు- స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు.

## నగరంలో మరోమారు హైడ్రా దాడులు

ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు-, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు- ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్తుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహారీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహారీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.

# దేవాలయాల్లో వరుస ఘటనలు



సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది.

## ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

(మొదటి పేజి (తరువాయి)

గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది.కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించడం గమనార్హం.

## మేం శాంతినే కోరుకుంటున్నాం

ఇస్లామాబాద్,మే6పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకోవడంతో పాక్‌లో విమర్శ్వఎదురవుతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు అక్కడి నేతలు రకరకాలగా వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఇప్పుడుమాట మార్చారు. గతంలో సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం కావాలా? శాంతి కావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మే ప్రయత్నమే చేశాడు. భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమేనని బిలావల్ భుట్టో పేర్కొన్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**



వర్ధన్నపేట, మే 06,తరంగాలు: విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా క్రమశిక్షణను అలవర్చుకొని చదువుతోపాటు , కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద కోరారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి రామ్ రెడ్డి, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణలతో కలిసి సందర్శించారు. వర్ధన్నపేట జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చెస్ ఆడుతుంటే వారితో ముచ్చటించారు. కట్ర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వేసిన యోగా ఆసనాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా క్రమశిక్షణను అలవర్చుకొని చదువుతోపాటు , కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరుచుకోవాలని సూచించారు. డాన్స్, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథమెటిక్స్ స్కిల్స్ ,ఆర్ట్ క్రాఫ్ట్స్, జీవన నైపుణ్యాలలో మేలుకువలు ఎంతో అవసరం అన్నారు. ప్రతి విద్యార్థిలో అనేక నైపుణ్యాలు దాగి ఉంటాయని, వాటిని వెలికి తీసినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు . ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ పర్వత రమణారావు, బరిగల దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పురుగు మందుల విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీలు.

**జిల్లా వ్యవసాయ అధికారి. పుల్లయ్య**



పాలేరు 06 మే. (తరంగాలు). కూసుమంచి నమండలంలోని నాయకన్ గూడెం, పాలేరు మరియు కూసుమంచి, గ్రామాలలోని ఎరువులు, పురుగుమందులు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య . తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. వానకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని స్టాక్ బోర్డ్ ను ధరల పట్టికను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఓ ఫార్మ్ పీసీలు తప్పనిసరిగా లైసెన్స్ లో పొందుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వర్ధన్నపేట,మే 06, తరంగాలు: మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 20 09-10 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 15 ఏళ్ల తర్వాత గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సమావేశమయ్యారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు.అప్పటి ఉపాధ్యాయులతో పెన వేసుకున్న తమ అనుబంధాన్ని తీపి జ్ఞాపకా లను నెమర వేసుకున్నారు.15 సంవత్సరాల నాటి మధురస్మృతులను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి ఆత్మీయ సమ్మేళనం వేదికగా అప్పటి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. చిన్ననాటి మిత్రులను కలుసు కోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయా యి. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు, కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు. దీంతో పాఠశాల ఆవరణం సందడిగా మారింది. ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలి










వరంగల్ ప్రతినిధి, మే 6,తరంగాలు :వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి.

స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని,ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసిపి తిరుపతి ఇన్స్‌స్పెక్టర్లు రమేష్,రాఘువేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

# వర్ధన్నపేటలో డిఆర్డిఓ సుడిగాలి పర్యటన

**స్నేహ సంఘాలు, ఈజీఎస్ పనులను పరిశీలించిన డిఆర్డిఓ**

వర్ధన్నపేట,ఏప్రిల్ 6,తరంగాలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను, గ్రామీణ పేదరికనే నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ బాలిక సంఘాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జిల్లాలోని రాయపర్తి వర్ధన్నపేట మండలాల్లో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో పాటు నాన్ ఫామ్ డిపిఎం భవాని తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా రాయపర్తి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు చేయడానికి సందర్శించి అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట మండలంలోని కట్రాల, కుమ్మరిగూడెం ఇల్లంద గ్రామాలను అకస్మికంగా తనిఖీ చేసి, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ సంఘాలు సమావేశాల్లో పాల్గొని కిశోర బాలికలకు పలు సూచనలు చేశారు. స్నేహ సంఘాల బాలికలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ పథకం ద్వారా చేపట్టిన పౌల్ట్రీ ఫాన్స్ , కొబ్బరి తోటలు, కాంపౌండ్ వివిధ పనులను పరిశీలించి రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. స్నేహ సంఘాల సమావేశాలను నిర్దేశించిన షెడ్యూల్ సమ్మర్ క్యాలెండర్ ప్రకారం వారానికి రెండు రోజులు (మంగళ, శుక్రవారం లో) తప్పనిసరిగా సమావేశాలను ఏర్పాటు చేసి సెషన్ వారీగా నిర్ణయించిన అంశాలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత గ్రామైక్య సంఘాల పై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాను పైలట్గా తీసుకొని వచ్చిన ఫలితాలు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా స్నేహ సంఘాల సమావేశాలకు తగిన షెడ్యూల్ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. స్నేహ సంఘాల నిర్వహణలో గ్రామైక్య సంఘాల వివోఏలు అలసత్వం వహిస్తే శాఖా



పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలు డిఆర్డిఓ కౌసల్య దేవి వెంట సెర్ప్ అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి, డిపిఎం భవాని, ఏపిఎం వేణు, ఏపీవో నాగేశ్వరరావు ఈసీ రాజు, ఎస్విఈపి ఏపిఎం అశోక్ సిఆర్పి మహబూబా, వివో ప్రతినిధులు మోడెం కవిత ఇల్లంద, కట్ర్యాల కుమ్మరిగూడెం గ్రామాల వివోఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆకుల స్రవంతి,రమ,మంజుల, స్వప్న,రజిత, స్నేహ సంఘాల బాలికలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ క్రీడాకారులే ఉత్తమ పౌరులు

జఫర్గడ్ ప్రతినిధి, మే 6,(తరంగాలు):మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు పి.ఎం.కూనూరు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ యండి పర్వాజ్ పాఠశాల ఆవరణలో బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ ను సందర్శించిన సందర్భంగాఉత్తమ క్రీడాక ారులు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని క్రమశిక్షణ పట్టుదలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని అభివృద్ధిని సాధించాలని విద్యార్థి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు విభేదాలు విడిచి జట్టు గెలుపునకు కృషి చేసినట్లు కుల మత వర్గ వైశ్యామ్యాలను విడిచిపెట్టి మనమంతా భారతీయులం అనే భావన మన ఐకమత్యానికి నాంది పలికే విధంగా క్రీడలు దోహదపడతాయని హెడ్ మాస్టర్ పర్వాజ్ విద్యార్థులకు హితువు పలికారు. యంగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా...08/05/2025 నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు 5 సంవత్సరంల నుండి 18 సంవత్సరంల లోపు బాలబాలికలు పాఠశాల మైదానంలో 15 రోజుల పాటు నిర్వహించే సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఇందులో ఇండోర్ ఔట్డోర్ క్రీడాంశాలతో పాటు పాటలు డాన్సులు డ్రాయింగ్ మ్యూజిక్ తదితర అంశాల పట్ల అవగాహన కల్పిస్తారు. ఇందుకు ఇన్స్ట్రక్టర్లుగా మచ్చా సుధాకర్ రెడ్డి, సాంబరాజు, విజయ్ కుమార్ శాస్త్ర బోయిన శ్రీలతలను నియమించారు.వీరికి ప్రభుత్వం నుండి 3000/ రూపాయల నగదు పారితోషికం




అందించబడునుఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ అసిస్టెంట్ టీచర్ రామమూర్తి ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ గారు స్వచ్ఛంద సేవకులు దాత డాక్టర్ పల్లె రాజు రెడ్డి,హాజరైనారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
బుధవారం 7-5 -2025

# మార్కెట్ సబ్ యార్డుకు ప్రభుత్వ భూమి కేటాయించాలి

**హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య కు వినతి పత్రం అందజేసిన వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



వరంగల్ ప్రతినిధి, మే 06,తరంగాలు :వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్ధన్నపేట పరధిలోని ఐనవోలు మండలంలో రైతుల సౌకర్యార్థము మార్కెట్ సబ్ యార్డు ఏర్పాటు కొరకు 6 ఏకరముల ప్రభుత్వ భూమి కేటాయించగలరని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు వినతి పత్రం అందజేశారు.గతములో ఐనవోలు తహసీల్దార్ 5 ఏకరముల భూమిని గుర్తించడం జరిగిందని కానీ అట్టి భూమి మార్కెట్ సబ్ యార్డుకు కేటాయించబడలేదు. అందుకు గాను ఐనవోల్ గ్రామపంచాయతీ పాలక వర్గం వారు గ్రామ రెవిన్యూ పరిదిలో ఆరు ఏకరముల ప్రభుత్వ భూమినీ గుర్తించి తీర్మానం చేసి అప్పటి కలెక్టర్ కు కూడా దరఖాస్తులు కూడా చేయడం జరిగింది.అయితే వర్ధన్నపేట ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు కూడా స్థల పరిశిలిన చేసి హన్మకొండ కలెక్టర్ కి ఎంఎల్ఏ నాగరాజు ల్యాండ్ ఉంది సంక్షన్ ఇవ్వండి అని రేక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగింది.కేటాయిస్తే సబ్ యార్డు నిర్మాణం, అందులో గోదాము మరియు కవర్ షెడ్డు నిర్మాణాలు చేపట్టవచ్చునని మరియు ఇట్టి యార్డు ఏర్పాటు చేస్తే ఐనవోలు మండల రైతులకు ఎంతో మేలు జరుగుతోందని కలెక్టర్ ను ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు.

కలెక్టర్ ను కలిసిన వారిలో వర్ధన్నపేట బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.


# 20 న చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలి

**యూ.పీ.హెచ్.సి. ఎస్.ఆర్.ఆర్.తోట.డాక్టర్ అనిత కు వినతిపత్రం అందజేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



వరంగల్ ప్రతినిధి,మే 06,తరంగాలు:మే 20 న ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే ఇందిరా పార్క్ మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని (ఏఐటీయూసి అనుబంధం) ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామ రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్.హెచ్ ఎంలో వివిధ బాగాల్లో 78 క్యాడర్స్ లో పని చేస్తున్న 17541 ఉద్యోగులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు హాజరు కావాలన్నారు.ఒక్క రోజు ధర్నా ఇందిరా పార్క్ కు ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎస్.ఆర్.ఆర్.తోట నర్సింగ్ ఆఫీసర్లు మంజుల , గుడికందుల వాణి ,ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక , ఏఎన్ఎంలు నర్మదా ,అనిత రాజేశ్వరి, సపోర్టింగ్ స్టాఫ్ కృష్ణవేణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి



కేసముద్రం,మే 06,( తరంగాలు)మద్యం మత్తులో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉప్పరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, తెలిపిన వివరాల ప్రకారంమండలం లోని ఉప్పరపల్లి గ్రామంకు చెందిన చీకటి లోకేష్ యొక్క భార్య గత పది సంవత్సరాల క్రితం కుటుంబ కలహాల కారణంగా వెళ్లిపోయింది.ఈ క్రమంలో లోకేష్ మద్యానికి బానిసై నాడు.చిన్న చిన్న పనులు చేసుకుంటూ మద్యం సేవిస్తూ ఇంట్లో ఒంటరిగానే ఉంటున్నాడు.మంగళవారం లోకేష్ ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో ఇరుగుపొరుగువారు వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది.స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు.లోకేష్ గత రెండు,మూడు రోజుల క్రితం మద్యం తాగి తన ఇంట్లో పడుకొని చనిపోయి ఉంటాడు అని, మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని మృతుడి అన్న వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదనీ ఎస్సై తెలిపారు.

# ప్రజలకు మంత్రి వరాల జల్లు..

**జూన్ 1 నుంచి మృతుల కుటుంబాలకు అర్థిక సాయం**

**నవదంపతులకు పొంగులేటి వారి నూతన వస్త్రాలు..**

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి..**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి..**

**ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..హర్షం వ్యక్తం చేసిన నేతలు.**



పాలేరు ఆర్సీ,06 మే, (తరంగాలు) తనని ఆదరించి అత్యధిక భారీ మెజారిటీ తో గెలపించి మంత్రిని చేసిన పాలేరు ప్రజల ఋణం తీర్చుకోవటానికి. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు వారాలు జల్లు కురిపించారు. ప్రజలందరికి అర్థిక చేయూతను అందించేందుకు మంత్రి మరో ముందడుగు వేశారు. పార్టీ నాయకుల కోరిక మేరకు పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరికి అర్థిక సాయం అందజేయనున్నారు. జూన్ 1 నుంచి పాలేరు నియోజకవర్గంలో మృతి చెందే ప్రతి కుటుంబానికి అండగా పొంగులేటి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. జూన్ 1 నుంచి చనిపోయే ప్రతి ఒక్క కుటుంబానికి పార్టీలకు అతీతంగా రూ.10వేల చొప్పున అర్థిక సహాయం అందించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేద ప్రజలు చనిపోతే వారి దహన సంస్కారాలకు కనీసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన పొంగులేటి .ఇకపై మృతుల కుటుంబాలకు భరోసా కల్పించాలని భావించారు. అలాగే పాలేరు నియోజకవర్గంలో ఎవరు వివాహం చేసుకున్న ఆ నవదంపతులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ నుంచి నూతన వస్త్రాలను అందిస్తామని మంత్రి ప్రకటించారు. పార్టీలకు అతీతంగా నవదంపతులకు నూతన వస్త్రాలను అందిస్తామని తెలిపారు.

హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తి మరణించి పుట్టెడు దుఃఖం లో ఉండే కుటుంబానికి పొంగులేటి అండ' గా ఉంటాను అని ముందుకు రావటం నిజం గా పేద ప్రజలు అదృష్టం అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి: మంత్రి

జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఈ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాలలో వర్గ పోరు లేకుండా అందరూ ఐక్యంగా ఉండి స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని, ఎవరు తప్పు చేసినా నాకు తెలుస్తుందని, తెలిసి తప్పు చేస్తే ఏ ఒక్కరిని వదిలేది లేదని స్పష్టం చేశారు. వర్గాలు ఉంటే, సమస్య ఉంటే నాలుగు గోడల మధ్య తెలుసుకోవాలని ఏ నాయకుడు కూడా రోడ్డెక్కి గొడవపడితే సహించేది లేదన్నారు. సమస్య జటిలంగా ఉన్నప్పుడు నా దృష్టికి తీసుకురావాలని మంత్రి పార్టీ శ్రేణులకు సూచించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల అయ్యిందని, ఈ కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలకు అందిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువైయ్యే విధంగా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ పథకాల గురించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు భరోసా ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను అందుతున్నప్పటికీ ప్రచారంలో వెనకంజలో ఉన్నామని, సోషల్ మీడియా చాలా వీక్ ఉందని, నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేయాలని సూచించారు.

# ఏరువాక పున్నమి (కారా పౌర్ణమి)పండుగకు ఆహ్వానం

**ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్యే గంగుల తదితర ప్రముఖులను ఆహ్వానించిన రాయచూరు మున్నూరుకాపు సంఘం**

హైదరాబాద్, మే 06,తరంగాలు :కర్ణాటకలోని రాయచూరుకు చెందిన మున్నూరుకాపు (బలిజ) సమాజం ప్రతి ఏటా జూన్ నెలలో ఏరువాక పున్నమి (కారా పౌర్ణమి)పండుగను ఘనంగా జరుపుకుంటారు. ముంగారు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు, రాయచూరు మాజీ ఎమ్మెల్యే ఏ.పాపారెడ్డి ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ఈ కారా పౌర్ణమి పండుగ ఉత్సవాలు మొదలయ్యాయి.అదేవిధంగా ఏడాది జూన్ 10,11,12వతేదీలలో ఈ పండుగ రజతోత్సవాలను ఘనంగా జరుపాలని రాయచూరు మున్నూరుకాపు సమాజం నిర్ణయించింది.ఇందులో భాగంగా కర్ణాటకలోని చిక్ బళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల నాయకత్వంలో 30మందితో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులను కలిసింది.కారా పౌర్ణమి పేరుతో తాము ప్రతి ఏటా రైతుల పండుగను ఘనంగా జరుపుతామని,ఇందులో భాగంగా వచ్చే నెల జూన్ 10,11,12వ తేదీలలో జరిపే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా ప్రదీప్ ఈశ్వర్,పాపారెడ్డిలు రవిచంద్ర, కమలాకర్ తదితర ప్రముఖులను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎద్దుల బల ప్రదర్శన,కుస్తీ పోటీలు జరుగుతాయని,ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉంటుందని వారు వివరించారు.ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీరమల్ల ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్,మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్,మరికల్ పోత సుధీర్ కుమార్,చందు జనార్ధన్,ఊసా రఘు,దుర్గం రవీందర్, చెరుకూరి శేషగిరిరావు,డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,తేళ్ల మురళీధర్,బేతి శ్రీధర్,బాపట్ల మురళి



తదితర ప్రముఖులను వారు ఆహ్వానించారు.ప్రదీప్ ఈశ్వర్,పాపారెడ్డిల నాయకత్వాన ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులు బీ.నర్సిరెడ్డి,జి.శేఖర్ రెడ్డి,సాయి,వినయ్ రెడ్డి,అమర్ నాథ్,జీ.ప్రతాపరెడ్డి,విజయ్ రాజు,హంపీ రెడ్డి,జీ.నరేష్,జీ.నర్సిరెడ్డి,యు.గోవిందరెడ్డి,దేవరాజ్ రెడ్డి తదితరులకు ఆత్మీయ స్వాగతం లభించింది. రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులను తెలంగాణ మున్నూరుకాపు సంఘం ప్రముఖులు శాలువాలతో సత్కరించారు,వారి గౌరవార్థం ఎంపీ రవిచంద్ర ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

# పది పాసైన విద్యార్థులను సన్మానించిన పెంద్ర

పాలేరు ఆర్సీ, 06మే 6, (తరంగాలు ) పది పాసైన విద్యార్థిని విద్యార్థులు.. భవిష్యత్ చదువుల్లో మంచిగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని, ఉన్న ఊరికి. .కన్నవారికి పేరు తీసుకురావాలని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య అకాంక్షించారు. ఇటీవలే ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలకు చెందిన సురభీ సుశ్వాంతి, రేపాకుల సాహితీ, పోతురాజు అస్మిత, ఐతగాని సరస్వతి, డి. శ్రావణి, మాదారపు శ్రీజ, దారావత్ సచిన్, ద్రావిడ్ జితేందర్ మరి కొంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రధానోపాధ్యా యుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెంద్ర అంజయ్య, మరో పూర్వ విద్యార్థి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముందుగా విద్యార్థులందరికీ స్వీట్లు పెట్టి అభినందించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెంద్ర అంజయ్య మాట్లాడుతూ పది పాస్ అయినా విద్యార్థులు ఇంటర్ మీడియట్ లో చేరబోతున్నారని, ఇంటర్ యువత భవిష్యత్ కు పునాది వేసే మొదటి అడుగు లాంటిదని అన్నారు. ఇప్పటి వరకు చదివింది ఒక ఎత్తు అయితే ఇంటర్ మీడియట్ ఒక ఎత్తు అని, మీ భవిష్యత్ ను పరిగణంలోకి తీసుకొని మంచిగా కష్టపడి, ఇష్టంతో చదువుకోవాలని కోరారు.



మంచి చదువులతో ఉన్నతిగా ఎదగాలని ఆకాంక్షించారు. మంచి మార్కులతో, ఉన్నత చదువాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఎస్. రాజా, ఎం. నిరజా గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం

– భద్రత సూచనలు పాటిద్దాం

విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా తగ్గ సూచనలు చేసిన డిఈ టెక్నికల్ పెద్దిరాజు






కేసముద్రం, మే 06,( తరంగాలు)నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా డి టెక్నికల్ పెద్దిరాజు విద్యుత్ భద్రత పై వినియోగదారు లకుమరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు.రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాలు నిమిత్తం వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు,కరెంటు మోటార్లు, కానీ పైపులు కానీ ఫుట్ వాల్యూమ్ లను ఏమరుపాటు తో తాకకూడదు.పొరపాటున కరెంటు ప్రసారం జరిగి ప్రమాదం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.వర్షాలు పడినప్పుడు విద్యుత్ స్తంభాలను తెగిపడిన తీగలను, స్టార్టర్ లను మోటార్లను తాకరాదని, వేలాడుతున్న కరెంటు తీగల గురించి లైన్లను చెట్ల కొమ్మలను తాకి మంటలు లేస్తే అధికారులకు తెలిపాలి. లూజ్ తీగలు మరియు ఎలాంటి ప్రమాదాల గురించి అయినా మీకు దగ్గరలోనే కరెంట్ ఆఫీస్కు మరియు సంబంధిత అధికారులకు తెలియజేయండి.డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజ్ లను మార్చడం,కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం,సర్వీస్ వైర్లను వీధి దీపాలను సరి చేసేందుకు ఇతరులు విద్యుత్ స్తంభాలను ఎక్కరాదు. సంస్థ సిబ్బంది సహాయం కోరడం తప్పనిసరిగా పాటించాలి.ఇంటి వరండాలో మరియు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ దగ్గరలో జిఐ వైర్ ను దండెం గా పెట్టి తడి బట్టలు ఆరవేయడం ప్రమాదకరం.. ఎవరికైనా కరెంట్ షాక్కు సంభవిస్తే దగ్గర్లోని వ్యక్తులకు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలని ఆత్రుత్తో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోకూడదు.షాక్ కు గురైన వ్యక్తిని సేవ్ చేయడానికి కరెంట్ సరఫరా కానీ వస్తువులను వాడడం సరైన పరిష్కారం అంటూ తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో డిఈ టెక్నికల్ పెద్దిరాజు,డిఈ ఆపరేషన్ విజయ్,ఏడిఈ కేసముద్రం ప్రశాంత్,ఏఈ కేసముద్రం%ఢ%ఇనుగుర్తి రాజు,సబ్ ఇంజనీర్ కరుణాకర్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



జఫర్గడ్ (ప్రతినిధి, మే 6,(తరంగాలు):మండలం లోని తమ్మడపల్లి ఐ గ్రామంలో కలకోటి.జయమ్మ.ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన జాఫర్ గడ్ మాజీ ఎంపీపీ. రడపాక.సుదర్శన్. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుల్లె. పరుశ రాములు మాజీ.ఉపసర్పంచ్ దేవదాసు మాజీ వార్డ్ సభ్యులు.ఎండీ అబ్దుల్లా,ఎండీ. ఖాజా, ఏలియా,సుధాకర్, భిక్షపతి,.ఎం రాజు, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 6(తరంగాలు) ఖమ్మం:ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరిండెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ. 14,98,610/-భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు.పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వర్షాకాలంలోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి.



పాలేరు ఆర్సీ 06మే (తరంగాలు)కూసుమంచి మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారంసంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం ఎస్సీ కాలనీలో 24 లక్షలతో, మల్లేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 36 లక్షలు, జక్కేపల్లి ఎస్సీ కాలనీలోని 20 లక్షలు అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,15 కోట్ల అంచనా వ్యయంతో పాలేరు పట్టణ పరిధిలో సూర్యాపేట- అశ్వరావుపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. నేలపట్ల గ్రామంలో పెండింగ్ అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు పూర్తి చేస్తామని, ఇండ్లపై నుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించే కార్యక్రమం చేపట్టామని, గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని, సాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా నిరు పేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటీ అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్య లను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేం దుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల తహశీల్దార్లు కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

వైద్యాధికారి డాక్టర్ సరోజ

ఆశా,ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
డిప్యూటీ డెమో అనిల్ కుమార్



చెన్నారావుపేట, మే 06,తరంగాలు :ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నారావుపేట వైద్యాధికారి డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో ఘనంగా ఆషా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు.అనవసరమైన



శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని సూచించారు. సంక్రవిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు.క్యాన్సర్, పాలి యాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు పల్లెదవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు.కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. వైద్యాధికారులు , సిబ్బంది ప్రజలకు అందించవల సిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు.సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపారు.

ఆశా,ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

డిప్యూటీ డెమో అనిల్ కుమార్

ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు రాబట్టడంతోపాటు ఉన్నతమైన సేవలందించాలని సూచించా రు. సఖి సిబ్బంది వారు అందించు సేవలపై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో సహకరించి అవసరమైన వారికి సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ సరోజ పల్లె దవఖాన డాక్టర్లు , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత ఆరోగ్య పర్యవేక్షకులు ప్రేమలత, సువార్త , సఖి సిబ్బంది స్వప్న కేస్ వర్కర్, శోభారాణి లీగల్ కౌన్సిలర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి వచ్చిన సిబ్బంది పద్మలత, మౌనిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్ లకు మండలాల కేటాయింపు పూర్తి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**హౌజింగ్ శాఖ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన 14 మంది ఏఈ లు**





ఖమ్మం జిల్లా బ్యూరో:మే 6(తరంగాలు) ఖమ్మం :హౌజింగ్ శాఖ బలోపేతం చేస్తూ ఔట్ సోర్సింగ్ పద్దతిన ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్ లకు మండలాల కేటాయింపు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,ఖమ్మం విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయించిందని కలెక్టర్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన ఏఇ లు కలెక్టర్ ని కలిశారు.ఈ సందర్భంగా కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.కామేపల్లి మండలానికి డి.నగేష్,నేలకొండపల్లి మండలానికి వి.లింగా,రఘునాధపాలెం మండలానికి జి. పుష్ప,చింతకాని మండలానికి టి.సుప్రియ,తల్లాడ మండలానికి షేక్ అస్మా, ఏన్కూరు మండలానికి బి. స్నేహ,కల్లూరు మండలానికి ఎన్.సాయి పవన్,వేంసూరు మండలానికి ఎం.శ్రీనివాస్,ముదిగొండ మండలానికి బి.సతీష్,ఎర్రుపాలెం మండలానికి పి.గోపి,సత్తుపల్లి మండలానికి వి. పవన్ కళ్యాణ్,పెనుబల్లి మండలానికి వై.కమల్ ప్రసాద్,కూసుమంచి మండలానికి ఏ.రవి,తిరుమలాయపాలెం మండలానికి కే. మిథున్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ కేటాయించారు.అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వెంటనే రిపోర్ట్ చేయాలని,అసిస్టెంట్ ఇంజనీర్లకు ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు అప్పగించాలని,వారి పనితీరు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్,డిఇ లు,తదితరులు ఉన్నారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం




కేసముద్రం,మే 06,(తరంగాలు) రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి వేసవి శిక్షణ తరగతుల ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు, ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి బి.రాజు, మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్ ,బేసిక్ మ్యాథ్స్ ,రకరకాల ఆటలు, నైతిక విలువలు వంటి ఇంకా అనేక అంశాల పైన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ప్రతి విద్యార్థికి ఉదయం పూట స్నాక్స్ అనేవి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాబట్టి విధిగా అందరూ ఉదయం 8 గంటల నుంచి పదిన్నర గంటల వరకు శిక్షణ తరగతులలో పాల్గొనాలని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, సురేష్, చందర్, లక్ష్మి కుమారి, మధు,మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## వృద్ధురాలు మృతదేహానికి పూలమాల వేసిన కంది కృష్ణ చైతన్య రెడ్డి



చెన్నారావుపేట మే 6 (తరంగాలు) చెన్నారావుపేట పాత ముగ్దూ%శీ%పురం గ్రామం లో జన్ను యకమ్మ 102 మృతి చెందిన విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ యూవ నేత కంది కృష్ణ చైతన్య రెడ్డి మృతురాలి పార్థివదేహానికి పూలమాలవేసినివాళులర్పించారు ఈ కార్యక్రమంలో. మాజి ఉపసర్పంచ్ మేకల సదయ్య, బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ బషీర్, సుంకరి సాంబయ్య, సుంకరి రాజు, నాంపల్లి రాములు, మదాసి చేరలు ,మంద సదయ్య, సుంకరి శ్రీధర్ , వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతితెలియజేశారు.

# శ్రీ భద్రకాళీ అమ్మవారి సేవలో నాయీబ్రాహ్మణులు

**ఏడవ రోజుకు చేరిన శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు**









వరంగల్ ప్రతినిధి, మే 06,తరంగాలు :కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన తర్వాత అమ్మవారికి బలి ఉత్సవం నిర్వహించారు. ఉభయదాతలైన హనుమకొండ నాయీబ్రాహ్మణ సంఘం వారి ఆహ్వానం మేరకు అనేక మంది నాయీ బ్రాహ్మణులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి పట్టుబట్టలు, పూలు, పండ్లు అన్నీ శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదమంత్రాలతో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞ గైకొని స్నపనమండపంలోకి వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.అనంతరం 500 మంది నారీవణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడింది. ఆ తర్వాత గ్రహమఖం, దుర్గాహెరీమం, లక్ష్మి హెరీమాదులు జరుపబడ్డాయి. అటుపిమ్మట అమ్మవారికి అమ్మవారికి బలి ఉత్సవం జరిగింది. నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగవెల్లి సరేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలయానికి విచ్చేసిన సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, అతిథులుగా సూర్యపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు డా.బండారు జగదీష్బాబు, గౌరవ సలహాదారులు తూముల సాంబయ్య, డా. జీవనాథ్, కమిటీ సభ్యులు కురిమిల్ల రమేష్, శ్రీరాముల రమేష్, శ్రీరాముల నరేందర్, జగన్, సురేష్, శివ, సతీష్, మధుసూదన్,వివిధ జిల్లాల నుండి అనేక మంది నాయీబ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లని త్రాగునీరు, అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈ.ఓ శేషభారతి పర్యవేక్షించారు.సాయంకాలం అమ్మవారికి అర్చనాదులు, సాయం ఔపాసన, దీక్షా హెరీమం, బలిహరణ జరుపబడిన అనంతరం అమ్మవారిని భద్రకాళి మహాత్రిపుర సుందరిగా అలంకరించి రథసేవ జరిపారు.

ఈ రథసేవలో వందలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. ఆహ్లాదకరమైన ప్రకృతి సిద్ధమైన వాతావరణంలో అమ్మవారి గుడిలో ఈ రథసేవ జరుగుతున్నంత సేపు భద్రకాళి శరణం మమ అనే నామ స్మరణతో దేవాలయ ప్రాంగణమంతా మారుమోగింది.

## తాడి చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కామగాని దిలీప్ గౌడ్**



నర్సంపేట /మే 6 /తరంగాలు: నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామ శివారు జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో సుమారు 150 తాటిచెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని యువజన గోపా నల్లబెల్లి మండల అధ్యక్షులు కామగాని దిలీప్ గౌడ్ అన్నారు.గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యంగా 150 పైగా పెద్ద పెద్ద తాటి చెట్లు జెసిబిలు,కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలైన గౌడ కార్మికులు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచెట్లను అక్రమంగా ధ్వంసం చేసిన కళాశాల యాజమాన్యంపై చట్టరీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం ఎక్సేంజ్ శాఖ ఉన్నత అధికారుల స్పందించి తాటిచెట్ల దహనం పై విచారణ చేపట్టి బాద్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతోపాటు భాధిత గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ పునరుద్ధన పనులు జరుగుచున్నది వినియోగదారులు సహకరించాలి

జఫర్గడ్ ప్రతినిధి, మే 6,(తరంగాలు):సోమవారం రోజు సంభవించిన ఈదురు గాలులు,భారీ వర్షం కారణంగా ఘనపూర్ డివిజన్ పరిధిలో 25 పోల్స్ ఘనపూర్ మండలం లో 3, చిల్పూర్ మండలం లో 15, జఫర్గడ్ మండలం లో 4 పలుకుతే మండలం లో 3 విరగడం జరిగినది.సుమారు ఐదు ట్రాన్స్ఫార్మర్ లు యొక్క స్ట్రక్చర్ లు దెబ్బతిన్నవి . వీటి యొక్క పునరుద్ధరణ పనులు పురోగతిలో ఉన్నాయి. దీనీవలన సంస్థ కి సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లింది. ఇందుమూలంగా విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మనవి. విద్యుత్ వినియోగదారులు ఎటువంటి సమస్య ఉన్న 1912 ని సంప్రదించగలరు.

## పెద్దిని అభినందించిన కేటీఆర్



నర్సంపేట మే 06 తరంగాలు: ఇటీవల బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన రజతోత్సవ మహా సభ విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషిచేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు ఈ సందర్భంగా మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి లతో కలిసి కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రజతోత్సవ సభ విజయవంతానికి కృషిచేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు కేటీఆర్ అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి. శ్రీధర్ బాబును కలిసిన డిసిసి ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి



వంగూర్. మే 6. తరంగాలు ప్రతినిధి కొండారెడ్డిపల్లి లో రాబోయే ఎలక్షన్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామము సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముత్యాల లక్ష్మారెడ్డి మంగళవారంహైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రివర్యులు పౌర సరఫరా శాఖ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్.బాబునుమర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులను లక్ష్మారెడ్డి పూలమాలతో శాలువాతో సన్మానించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చాలాకాలం నుండి పనిచేస్తున్నానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రులను లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి పోక్స్ పర్సన్ వేణుగోపాల్ రెడ్డి. కస్తూరి ఫౌండేషన్ సభ్యులు కంకణాల నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు

# రైతులకు మధ్యాహ్న భోజనం

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ



ఆమనగల్. మే 6 తరంగాలు ప్రతినిధిఆమనగల్ స్థానిక మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు మధ్యాహ్న భోజన కార్యక్రమం రైతుల కోసం ఏర్పాటు చేయబడింది. వ్యవసాయానికి వెన్నెముకలైన రైతుల శ్రమను గౌరవిస్తూ,వారిని ఆదరించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తక్కువ సమయంలో రైతులకు విశ్రాంతిని కలిగించేలా ఆకర్షణీయమైన భోజనం అందించబడింది. మార్కెట్ కమిటీ సభ్యులు మరియు అధికారులు స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం రైతుల సంక్షేమం పట్ల మార్కెట్ కమిటీ తీసుకుంటున్న చొరవకు నిదర్శనమని పలువురు స్థానికులు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు, కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, బిచ్య నాయక్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, సీనియర్ నాయకుడు హీరా సింగ్, రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, దొడ్డు కృష్ణ యాదవ్, సలీం, పర్వతాలు మరియు రైతులు మల్లయ్య, రాములు, శ్రీనివాస్, బజారు తదితరులున్నారు.

# మగ్దుంపురం తాటి వనమును ధ్వంసం చేసిన జయముకి కాలేజీ యాజమాన్యం

## దాదాపు 150 చెట్లు కు ధ్వంసం

## చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు ఆందోళన



చెన్నారావుపేట మే 6 (తరంగాలు)చెన్నారావుపేట మండలంలోనిమగ్దుంపురం గ్రామం శివారుకు ఉన్నజయముకికాలేజ్ఆవరణంలో వున్న తాటి వనంలోని తాటిచెట్లను ఎన్నోసంవత్సరాలుగాముగ్దుంపురం గీత కార్మికులు కళ్ళు గీసుకుంటూజీవనంసాగిస్తున్నారు. గౌడసంఘానికితెలియజేయకుండా వారికి ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యంగా దాదాపు 150 పై చిలుకు పెద్ద పెద్ద తాటి చెట్లను, బొత్తలనుజెసిబిలు , కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు జయముకి కాలేజీ యాజమాన్యాన్ని వివరణ అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండిఅనిదురుసుగాసమాధానంచెప్పారు.కావునఅధికారులు ,మీడియా మిత్రులు ,మిగతా గ్రామాల గౌడ సోదరులు , గౌడ సంఘాలు, స్పందించి. మాకు న్యాయం కలిగే విధంగా సహాయ సహకారాలు అందించవల సిందిగా కోరుచున్నాము.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

## 12వ రోజుకు చేరిన ఆటో రథయాత్ర



నర్సంపేట మే 06 తరంగాలు : రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటో రథయాత్ర ఏప్రిల్ 25న మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రారంభమై మంగళవారం నర్సంపేటకు చేరుకుంది జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటో రథయాత్రకు బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు ఆధ్వర్యంలో నవ తెలంగాణ ఆటో యూనియన్ అనుబంధ ఆటో డ్రైవర్లు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు లక్షల 50వేల ఆటో డ్రైవర్లు ఉన్నారని మహాలక్ష్మి పథకంతో వారి జీవనోపాధి మీద దెబ్బపడి ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకానికి ప్రత్యామ్నాయంగా ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12 వేల రూపాయలు కాకుండా నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లను చైతన్య పరుస్తూ ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే భారీ బహిరంగ సభకు ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు తేజావత్ సాయి మల్లంపల్లి అడ్డా అధ్యక్షుడు పూజారి బాబు మాదన్నపేట రోడ్డు అడ్డా అధ్యక్షుడు ఎం రవికుమార్ జీవన్ రఘు సాయి పవన్ మణిదీప్ తో పాటు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# 1949 నాటి బుద్ధగయ ఆలయ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

## బుద్ధగయ మహాభోధి బుద్ధ విహార్ విముక్తి కోసం భారతీయ బౌద్ధ మహాసభ

## తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహించిన శాంతి ర్యాలీ...

## స్వతంత్ర నిర్వహణ ఏర్పాటు చేయాలి

## భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. బొమ్మల్ల. అంబెడ్కర్ బౌద్ధ ఉపాసకులు



వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 6,(తరంగాలు) క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో అశోక చక్రవర్తి నిర్మించిన మహా బోధి ఆలయం 2500 సంవ త్సరాల క్రితం భగవాన్ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన ప్రదేశానికి గుర్తుగా అత్యంత పవిత్రమైన బౌద్ధ ప్రదేశంగా నేడు బాసిల్లుతుంది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన బీహార్ లోని బుద్ధగయలోని మహాబోధి మహా విహారం ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ మందికి పైగా బౌద్ధులకు ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుంది . అయితే 1949 నాటి బుద్ధగయ ఆలయ చట్టం ప్రకారం దాని పాలన నిర్వహణలో బౌద్ధుల హక్కులు గౌరవాన్ని కాలరాశి వారి పవిత్ర వారసత్వంపై వారికి గల స్వయం ప్రతిపత్తిని నిరాకరిస్తుంది. భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, లౌకిక సూత్రాలు అన్ని మతాలకు సమాన హక్కులు హామీ ఇస్తున్నప్పటికీ బీహార్ ప్రభుత్వం బుద్ధగయ ఆలయ నిర్వహణ కమిటీ బౌద్ధుల విశ్వాసాలను కాలరస్తున్నాయి. 1949 చట్టం ప్రకారం 9 మంది కమిటీ సభ్యులు నలుగురు మాత్రమే బౌద్ధులుగా కాగా జిల్లా మెజిస్ట్రేట్ చైర్మన్ సహా మెజారిటీ బ్రాహ్మణులు ఉన్నారు. ఈ నిర్మాణం మత స్వేచ్ఛ మరియు స్వయం ప్రతిపత్తికి హామీ ఇచ్చే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 మరియు 26 అలాగే మైనార్టీ హక్కులను రక్షించే ఆర్టికల్ 29 ని విస్మరిస్తుంది. ఆలయ పరిపాలనలో బుద్ధులు గాని వారు సభ్యులుగా ఉండి బౌద్ధ సంప్రదాయాల, సమగ్రత మరియు ప్రామాణికథకు తూట్లు పొడుస్తున్నారు. ఈ ప్రజాస్వామిక విధానాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు దారితీసి ఫిబ్రవరి 12 నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న బౌద్ధ బిక్షులకు మద్దతిస్తున్న 500 పైకి పైగా సంస్థలు భారత్ అమెరికా కెనడా బంగ్లాదేశ్ థాయిలాండ్ లావోస్ శ్రీలంక మరియు తైవాన్లలో బౌద్ధ సమాజాలు ఆలయం సరియైన యొక్క నియంత్రణను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సంఘీభావం ప్రకటించాయి.

చారిత్రాత్మకంగా శ్రీలంక సంస్కర్త అణగారిన దమ్మపాల జపాన్ సన్యాసి బిక్కు కోజుంతో కలిసి 1891లో ఆలయ పునరుద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించారు.

1942 లో రాహుల్ సంస్కృత్ కాంగ్రెస్ పార్టీని ఆలయాన్ని బౌద్ధులకు తిరిగి ఇవ్వాలని కోరారు తన విజ్ఞప్తిని విస్మరించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు స్వాతంత్రం సిద్ధించిన తర్వాత బుద్ధ గయ ఆలయాన్ని బదిలీ చేస్తామని మాత్మ గాంధీజీ హామీ ఇచ్చారు అయినప్పటికీ 1949 చట్టం ఈ హామీని మోసం చేసి ఆలయాన్ని బ్రాహ్మణ హిందువుల నియంత్రణలోని ఉంచింది ఈరోజు హైదరాబాద్ కేంద్రంలో బౌద్ధ సంఘాల ఆధ్వర్యంలో భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ శాఖ నుండి బుద్ధగయ మహా బోధి మహావీర ఆలయాన్ని బుద్ధిష్ సంఘాలకు అప్పగించాలని కోరుతూ ఇందిరా పార్క్ నుండి ట్యాంక్ బండు అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో బౌద్ధ సంఘాలు అంబేద్కర్ సంఘాలు సమత సైనిక్ సభ్యులు పాల్గొన్నారు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ అధ్యక్షులు పరంధాములు సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ బౌద్ధ ఉపాసకులు బంతి బంతి దమ్మ గోష్. తో సహా పలువురు భిక్షులు రాజేశ్వరరావు మహిళలు పురుషులు ఆశీష జనావాహినితో ఆశిష జన వాహితో మహిళలు పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఇందులో వరంగల్ నుండి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మల అంబేద్కర్ వరంగల్ జిల్లా సెక్రెటరీ ఏ కుమార్ కొమురయ్య,జక్కుల రాజు, తల్లమల్ల హసేన్,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆశ డే వేడుకలు




జఫర్గడ్ ప్రతినిధి,మే 6, (తరంగాలు):

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జఫర్గడ్ లో ఆశా డే సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైద్యాధికారి మల్లికార్జున్ రావు. వైద్యాధికారి డాక్టర్ రాజమల్లు ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ప్రజలకు అందవలసిన సేవలను గురించి సమయపాలన గురించి వివరించారు ప్రభుత్వం నిర్దేశించిన లక్షణం చేరుకోవాలని మతశించి సంరక్షణ ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీ వ్యాధి నిరోధక టీకాలు అందించాలని అవసర మైన శాస్త్ర చికిత్సలు చేయకుండా సాధారణ ప్రసాదాలు జరిగేలా ప్రోత్సహించాలని సూచించారు

సంక్రమిత వ్యాధులు ఆ సంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగుచేసలు అందించాలని కోరారు. సబ్ సెంటర్ నిర్మాణస్థితి పై సమాచారం ఇవ్వడం తప్పిపోయిన మోతాదులు కోసం ప్రత్యేక ప్రోగ్రాం గురించి వివరించారు తెల్లవారుజామున ఆరెకలాపాలను సూచించడం ద్వారా వేడి సంబంధిత అనారోగ్యం హెచ్ఆర్ఐ పై ప్రజలకు అవనా కల్పించడం కార్మికులకు తగినంత ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం చేయాలని చెప్పారు మళ్లీ వచ్చే నెలలో సమీక్ష నిర్వహించబడుతుంది అన్ని ఆరోగ్య సూచికలతో మెరుగుదలరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాజమల్లు, డాక్టరు ,సూపర్వైజర్లు ఇందిరా,చుక్కమ్మ ఏఎన్ఎంలు ఆశ లు తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం

## రెవిన్యూ సదస్సును సందర్శించిన ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వర్ధన్నపేట, మే 06,తరంగాలు: భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం అని వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్య నారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ సందర్శించి రెవెన్యూ సదస్సు జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ... భూభారతి చట్టం అమలుపై వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏంపిక చేయడం జరిగింది.వరంగల్ జిల్లాల్లో 12 మండలాలు ఉన్నప్పటికీ మన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్.నాగరాజు ప్రత్యేక చోరువతో వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం పైలెట్ ప్రాజెక్ట్ గా ఏంపికావడం జరిగిందనీ అని అన్నారు.ప్రజాకోణంలో తీసుకువచ్చిన భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య అన్నారు.

రెవెన్యూ సదస్సులలో రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి రైతుల సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో సమగ్రమైన అధ్యయనంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకుపోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం,

గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో కుటుంబాలు భూసంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆరోపించారు.ఒక కుట్రపూరతంగా, దురుద్దేశ్యముతో తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు ఇప్పటికీ అవస్థలు పడుతున్నారని అన్నారు. ధరణి ప్రజల జీవితాలు ఆగం చేసింది.ధరణి వల్ల ఎన్నో రైతు కుటుంబాలు చిన్నభిన్నాం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పెద్దలే ధరణి దంతాలకు అండగా నిలిచారని ఆరోపించారు.అందుకే సీఎం రేవంత్ రెడ్డి సలహాలు, సూచనలు మరియు ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్ళలో ఆనందం చూడాలనే సంకల్పంతో భూభారతి చట్టాన్ని తీసుకురవడం జరిగిందని తెలిపారు.

## మనీలాండరింగ్ కేసులో భారతీయ బిలియనీర్‌కు ఐదేళ్ల జైలు

దుబాయ్,మే6మనీలాండరింగ్ కేసులో దుబాయ్‌లో నివసిస్తున్న భారతీయ బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నికి అక్కడి కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. షెల్ కంపెనీల నెట్‌వర్క్ ద్వారా మిలియన్ దిర్హామ్‌లను లాండరింగ్, అనుమానస్పద లావాదేవీలకు పాల్పడినందకు బల్వీందర్‌కు ఈ శిక్షపడింది. అంతేకాక.. ఈ ప్రముఖ వ్యాపారవేత్తకు 5లక్షల ఆఊఉ (రూ.1.14 కోట్లు-)తో పాటు- 150 మిలియన్ ఆఊఉ(రూ.344 కోట్లు-) జరిమానా విధించింది. ఈ శిక్షా కాలం పూర్తయిన తర్వాత దేశం వదిలి పోవాలని కోర్టు ఆదేశించింది. మనీలాండరింగ్ కేసులో సాహ్నితో పాటు-.. అతని కొడుకుతో కలిపి మరో 32 మంది ఉన్నట్లు- తెలుస్తోంది. ఇందులో కొందరు తప్పించుకుని తిరుగుతున్నట్లు- సమాచారం.

## బలూచిలో భారీ పేలుడు

ఇస్లామాబాద్,మే6 పాకిస్థాన్ లోని బలూచిస్థాన్‌లో భారీ పేలుడు సంభవించింది. దక్షిణ బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో పాకిస్తాన్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని దుండగులు భారీ ఐఈడీ బాంబ్‌ను పేల్చారు. ఈ ఘటనలో ఏడుగురు పాక్ జవాన్లు మృతి చెందగా.. మరికొందరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారని వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ఈ దాడికి ఇంకా ఏ సంస్థ బాధ్యత వహించలేదు. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు మొదలుపెట్టారు. ఏప్రిల్ 15న బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో పోలీసు ట్రక్కును లక్ష్యంగాచేసుకుని భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడులో పేలుడులో ముగ్గురు వ్యక్తులు మరణించగా, 19 మంది గాయపడ్డారు. ఈ ఘటన మురవకముందే మరోసారి ఆర్మీ వాహనమే లక్ష్యంగా అలాంటి తరహా దాడే జరిగింది. ఈ ఘటనపై పాక్ ఆర్మీ విచారణ మొదలుపెట్టింది. కాగా, బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ గత కొంతకాలంగా పాకిస్తాన్ నుంచి బలూచిస్తాన్ స్వాతంత్య్రం పోరాడుతోన్న విషయం తెలిసిందే.

# రేవంత్ రెడ్డి పై రాజ ద్రోహం కేసు పెట్టాలి

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట మే 06 తరంగాలు: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఎక్కడపడితే అక్కడ రాష్ట్రం పరువు తీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తనకు తానుగా చెప్పుల దొంగగా అభివర్ణించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతగాక హామీలు అమలు చేయలేక మూడున్నర సంవత్సరాల ముందే కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని పెద్ది విమర్శించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడపడితే అక్కడ తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా చిత్రీకరిస్తున్నాడని ప్రజలకు ఉద్యోగులకు మధ్య విభేదాలు సృష్టించి తన్నుకు చావండని ముఖ్యమంత్రి సలహాలు ఇస్తున్నారని దేశం ముందు తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీలో తనను బ్యాంకర్లు చెప్పుల దొంగ లాగా చూస్తున్నారని అభివర్ణించుకోవడం దురదృష్టకరమని దేశం ముందు తెలంగాణ పరువు తీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు బేశరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్వయంగా ఒక ముఖ్యమంత్రి ఢిల్లీలో చెప్పుల దొంగగా కనబడితే స్థానికంగా గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు గత కేసిఆర్ ప్రభుత్వం ఎఫ్ ఆర్ బి ఎం మరియు కేంద్ర ప్రభుత్వం అనుమ తితోనే అప్పులు చేయడం జరిగిందని దేశంలో తెలంగాణ కన్నా 28 రాష్ట్రాలు ఎక్కువగా అప్పులు చేశాయని మిగతా రాష్ట్రాలలో ఈ పరిస్థితి లేనప్పుడు తెలంగాణకే ఈ స్థితి ఎందుకు వచ్చిందో దీనికి కారణం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్ధతే అని అన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు అడ్డగో లుగా 420 హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత అపరిచితుడు లాగా మాట్లాడుతున్నాడని తాను ఈ రాష్ట్రంలో లేనట్టుగా తనకేమీ తెలియనట్టుగా కొత్తగా ఈ రాష్ట్రం అప్పుల్లో ఉంది దివాలా చేసింది అనా పైసా రావడం లేదు అని చెప్పడం ముఖ్యమంత్రి తాను ఇచ్చిన హామీల నుండి తప్పించుకోవడమేనని అన్నారు సోమవారం రేవంత్ రెడ్డి మాటలు విన్నాక ఏ రాష్ట్రంలో ఏ కాంట్రాక్టర్ కూడా ముందుకు వచ్చి పనులు చేయలేని పరిస్థితి ఉందని ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి కీలకమైన పథకాల అమలు కూడా కష్ట సాధ్యమే అనిపిస్తుంది అన్నారు పెట్టుబడిదారులు రాష్ట్రానికి రాకుండా కంపెనీలలో పెట్టుబడులు పెట్టకుండా ఉద్యోగాలు కల్పన జరగకుండా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సూచిస్తున్నట్లు తెలిపారు ప్రజలు ఎక్కడ నిలదీస్తారో ఎక్కడ ఎదురు తిరుగుతారో అని భయపడి పరిపాలన చేతకాదు హామీలు అమలు చేయలేము అని మూడున్నర సంవత్సరాల ముందే కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసి ందని విమర్శించారు ఇందిరమ్మ ఇండ్లు యువ వికాసం మహాలక్ష్మి రైతు భరోసా రుణమాఫీ కళ్యాణ లక్ష్మి తులం బంగారం పెన్షన్ల పెంపు లాంటి పథకాల అమలుపైన ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారు అన్నారు దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగిన తెలంగాణను నేడు దేశం ముందు దివాలా రాష్ట్రంగా చిత్రీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు ఏ మాత్రం పరిపాలన అనుభవం లేని ముఖ్యమంత్రి మంత్రులకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదని వీరిపైన రాజద్రోహం కేసు పెట్టాలని డిమాండ్



చేశారు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధిక జీడీపీని కలిగి దేశానికి అత్యధికంగా జిఎస్టి చెల్లించే స్థాయికి ఎదిగిన తెలంగాణను నేడు అప్పుల పుట్ట రాష్ట్రంగా మారిందని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పడం తెలంగాణ ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమేనన్నారు ఎన్నికల ముందు ఉద్యోగులను రెచ్చగొట్టి వాళ్ళ సేవలను వాడుకొని అధికారంలోకి వచ్చినా తర్వాత ఉద్యోగులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టారని మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అడగడం నేరమవు తుందా అని ప్రశ్నించారు ఉద్యోగుల సంక్షేమం కోసం పథకాలు ఆపమంటారా అని చెప్పడం ప్రజలకు ఉద్యోగులకు మధ్య విభేదాలు సృష్టించడమేనని మండిపడ్డారు తెలంగాణ సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమైనదని వారి హక్కుల సాధనకు ప్రతిపక్షంగా బి.ఆర్.ఎస్ వారి వెంట ఉంటుందని ఉద్యోగులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను నెరవేర్చాలని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- కాట్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్
- దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన
- రామవరంలో మంచినీటి సరఫరా పరిశీలన
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లి









వరంగల్ ప్రతినిధి, 6 మే, తరంగాలు

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

భూభారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, తుల సందేహాలను నివృత్తి చేశారు.భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.ఫార్మార్ రిజిస్ట్రర్ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చుతగ్గులు వారసత్వ భూములు భూ స్వభావం, తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.

**కాట్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

వర్ధన్నపేట మండలం కాట్రియాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పిల్లలు క్రీడలు మరియు ఇతర సహా పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని, తద్వారా వారి శారీరక, అభిజ్ఞ సామర్థ్యాలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల సజాత్మకతను పెంపొందించాలని అధికారులను సూచించారు.

**దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన**

దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పనితీరు ధాన్యం నాణ్యత రైతుల అవసరాలు, డబ్బుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీటి అందుబాటులో ఉండాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యదర్శికంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.

సమస్యలు ఉన్నాయని ధాన్యం ఎగుమతి కొరకు ప్రస్తుతం ఉన్న ఒక లారీ ట్రిప్పు బదులు మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనంగా లారీ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన**

వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట, ఉప్పరపల్లి, రామవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అయితే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిరుపేదలకు అందేలా జరగాలని అధికారులకు ఆదేశించారు.

**మంచినీటి సరఫరా పరిశీలన**

రామవరం గ్రామంలో కలెక్టర్ నేరుగా గృహిణి తో మంచినీటి సరఫరా సక్రమంగా అవుతుందా అని అడుగగా, చివరి ఇంటి వరకు ప్రతిరోజు మంచినీరు అందుతుందని వారు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గైర్హాజరైన వైద్యులపై తాకీదులు జారీ చేయాలని సూపరింటెండెంట్ రామ్మూర్తిని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డబ్ల్యూ ఎస్ డి ఈ శ్రీనివాస్,తహసిల్దార్ విజయసాగర్, మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రస్తుతానికైతే ‘టీ జీరో’ ట్రేడింగ్ ఐచ్ఛికమే

న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్లో ప్రస్తుతానికైతే టీంజీరో ట్రేడింగ్ ఐచ్ఛికమని క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ స్పష్టం చేసింది. అయితే ఈ వెసులుబాటు మార్కెట్ వర్గాలు క్రమంగా ఈ విధానానికి మారేందుకు దోహదం చేస్తుందని సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే చెప్పారు. షేర్ల అమ్మకాలు, కొనుగోళ్లు, నగదు చెల్లింపుల ప్రక్రియ ఒకేరోజు ముగిసే విధానాన్ని టీంజీరో సెటిల్‌మెంట్ అంటారు. సెబీ ప్రస్తుతం ఈ విధానాన్ని తప్పనిసరి పద్ధతిలో కాకుండా ఐచ్ఛిక పద్ధతిలోనే అమలు చేస్తోంది. కాగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంపైనా సెబీ చీఫ్ మాట్లాడుతూ.. ఈ సరికొత్త టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదన్నారు. నియంత్రణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు సెబీ ఇప్పటికే ఏఐని వినియోగిస్తోందన్నారు. ప్రస్తుతం ఐపీఓ పత్రాల




ప్రాసెసింగ్, ఇతర కార్యకలాపాల పర్యవేక్షణ కోసం దీన్ని ఉపయోగిస్తున్నట్టు వెల్లడించారు.

# భారత స్టాక్ మార్కెట్లకు స్వర్ణయుగం..




విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారత మార్కెట్ల లోకి కొనసాగుతూనే ఉండటం, తగ్గుతున్న ముడి చమురు ధరల కారణంగా భారత మార్కెట్లు తారాస్థాయికి పెరుగుతున్నాయి. బెంచ్‌మార్క్ సూచీలు గత 16 సెషన్లలో 12 సెషన్లు లాభపడటం విశేషం.విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారత మార్కెట్లలోకి కొనసాగుతూనే ఉండటం, తగ్గుతున్న ముడి చమురు ధరల కారణంగా భారత మార్కెట్లు తారాస్థాయికి పెరుగుతున్నాయి. వీటి నేపథ్యంలో మెరుగైన సెంటి మెంట్ తోడవడంతో ఇవాళ (మే 5న) బెంచ్‌మార్క్ సూచీ లు 2025కి అత్యధిక ముగింపు స్థాయిలో ము గిశా యి. మార్కె ట్లు ముగిసే సమ యానికి, సెన్సెక్స్ 0.4 శాతం లేదా 295 పాయింట్లు పెరిగి 80,797 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 0.47 శాతం లేదా 114.45 పాయింట్లు పెరిగి 24,461 వద్ద ఉంది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 1.45 శాతం లాభపడగా, బిఎస్ఇ స్మాల్‌క్యాప్ 1.23 శాతం లాభప డింది.ఇక, ఇవాళ్టి ట్రేడింగ్ విషయా నికొస్తే, మంచి గ్యాప్ అప్ తో ఇవాళ మార్కెట్లు ఓపెన్ అయ్యాయి. తర్వాత, ఇండెక్స్ రోజంతా రేంజ్‌బౌండ్‌లో ఉండి చివరికి 114.45 పాయింట్ల లాభాలతో సెషన్‌ను 24,461.15 వద్ద ముగించింది. బ్యాంక్ నిఫ్టీ, %ఖాఖ% బ్యాంక్‌లు మినహా, అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లో ముగిశాయి. ఆటో, ఎనర్జీ టాప్ పెర్ఫార్మర్‌లుగా ఉద్భవించాయి. మిడ్‌క్యాప్ ఇంకా స్మాల్‌క్యాప్ సూచీలు గణనీయంగా పురోగమించి, ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌ను అధిగమించిన విస్తృత మార్కెట్లలో నిజమైన ఊపు కనిపించింది. బెంచ్‌మార్క్ సూచీలు గత 16 సెషన్లలో 12 సెషన్లు లాభపడటం విశేషం. దీనికి ప్రధాన కారణం ఫారిన్ పోర్ట్ పోలియో ఇన్వెస్టర్స్. వీళ్లు తిరిగి కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో భారత మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో ఈ కాలంలో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 10 శాతానికి పైగా పెరిగాయి. గత 11 సెషన్లలోనే, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.38, 300 కోట్లకు పైగా ఈక్విటీలను కొనుగోలు చేశారని %చీణాణా% డేటా చెబుతోంది. మరోవైపు, బ్రెంట్ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు %వి%60 కంటే తక్కువగా పడిపోయాయి. ఇది ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు 20 శాతం తగ్గుదలను సూచిస్తుంది.

# తగ్గిన ధరలకు బ్రేక్..

**మళ్లీ పుంజుకున్న బంగారం, తగ్గిన వెండి ధరలు**




బంగారం, వెండి ధరలు 60 నుంచి 70 వేలకు వస్తాయని ఆశించిన వారికి షాకింగ్ న్యూస్ వచ్చేసింది.
ఎందుకంటే పసిడి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. గత వారం భారీగా తగ్గిన రేట్లు, ఇప్పుడు మళ్లీ పెరిగాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.తగ్గిన ధరలకు బ్రేక్..మళ్లీ పుంజుకున్న బంగారం, తగ్గిన వెండి ధరలుదేశవ్యాప్తంగా గత వారం భారీగా పడిపోయిన ధరలకు బ్రేక్ పడింది. ఈ వారం మళ్లీ పెరుగుదల ట్రెండ్ వచ్చేసింది. ఈ క్రమంలోనే నేడు (మే 5, 2025) బంగారం ధరలు మళ్లీ పెరిగాయి (%+శీశ్రీౕ౹ాతీఅఎవం =ఱంవ%). సోమవారం మార్కెట్ మొదలైన నేపథ్యంలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. అదే సమయంలో వెండి ధరలు భారీగా తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో మే 5, 2025న 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,750కి చేరుకుంది. ఇది మునుపటి రోజుతో పోలిస్తే రూ. 20 ఎక్కువ. ఇక 100 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ. 8,77,500గా ఉంది. ఇక 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 22 పెరిగింది. ఈ క్రమంలో 100 గ్రాముల ధర రూ. 9,57,300కు చేరుకుంది.
వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. బంగారం ధరలు పెరుగుతుంటే, వెండి ధరలు మాత్రం భారీగా తగ్గాయి. ఈ క్రమంలో మే 5న కేజీ వెండి ధర రూ. 1000 తగ్గి రూ.97,000కు చేరుకుంది.

# బుమ్రా వైస్ కెప్టెన్సీ బాధ్యతల తొలగింపు!




ఐపీఎల్ తర్వాత టీమ్ఇండియా జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఆతిథ్య జట్టుతో భారత్ ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్ ఆడనుంది. జూన్ 20– ఆగస్టు 04 వరకు పర్యటన సాగనుంది. అయితే ప్రస్తుతం టీమ్ఇండియా టెస్టు జట్టుకు సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్?గా వ్యవహరిస్తుండగా, స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. అయితే ఈ టెస్టు సిరీస్?కు బుమ్రాను వైస్ కెప్టెన్? హోదా నుంది తప్పించే ఛాన్స్ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. గత కొంతకాలంగా బుమ్రా గాయాల బారిన పడుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఫిట్?నెస్ పరంగా వరుసగా ఐదు టెస్టు మ్యాచ్?ల్లో బుమ్రా ఆడడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుమ్రా రెండు లేదా మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన టెస్టులకు బుమ్రా బెంచ్?కే పరిమితం కావొచ్చు. అందుకే సిరీస్ మధ్యలో వైదొలిగే ప్లేయర్?కు కాకుండా అన్ని మ్యాచ్?లు ఆడగలిగే మరో ప్లేయర్?కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్?మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాడట. తాత్కాలికంగా కాకుండా సుదీర్ఘ కాలం జట్టుకో కొనసాగే ప్లేయర్?నే వైస్?గా ఎంపిక చేయాలని భావిస్తున్నాడని టాక్.

ఈ క్రమంలో యంగ్ ప్లేయర్ శుభ్?మన్ గిల్?కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ‘బుమ్రా ఐదు టెస్టులు ఆడే ఛాన్స్? లేదు. అందుకే ఆయా మ్యాచ్‌లకు ఒక్కొక్క ప్లేయర్?ను వైస్?గా నియమించడం కుదరదు. అందుకే ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్?కే వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇవ్వాలని అనుకుంటున్నాం’ అని బీసీసీఐ మెంబర్ ఒకరు పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా మూడు టెస్టులకు కెప్టెన్?గా వ్యవహరించాడు. 2022లో తొలిసారి ఇంగ్లాండ్?పై టెస్టు మ్యాచ్?లో జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్?లో టీమ్ఇండియా ఓడింది. ఇక గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్– గావస్కర్ ట్రోఫీలో తొలి, ఐదో మ్యాచ్?కు కెప్టెన్సీ చేశాడు. ఇందులో ఫస్ట్ టెస్టులో నెగ్గగా, ఐదో మ్యాచ్?లో భారత్ ఓడింది.

# రియాన్ పరాగ్ 6 బంతుల్లో 6 సిక్సర్లు


ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్స్‌ల వర్షం కురిపించారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్సర్లుగా మలిచాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ చూసిన వారికి తొలి టీ20 వరల్డ్ కప్‌లో యువరాజ్ సింగ్ సిక్సర్లను గుర్తుకుతెచ్చాడు. అయితే రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్‌లు బాదినప్పటికీ యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్ బాదినప్పటికీ, ఓవర్లో ఆరు సిక్స్‌లు బాదిన వారి జాబితాలో యువరాజ్ సింగ్ సరసన చేరలేకపోయాడు. ఎందుకంటే పరాగ్ ఒకే ఓవర్‌లో వరుసగా ఆ ఆరు సిక్స్‌లు కొట్టలేదు. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో కేకేఆర్ బౌలర్ మొయిన్ అలీ ఓవర్‌లో రెండవ బంతికి స్ట్రైక్‌కు వచ్చిన రియాన్ పరాగ్ వరుసగా 5 సిక్స్‌లు బాదాడు. ఆ ఓవర్ ముగిసింది. మరుసటి ఓవర్ మొదటి బంతిని షిమ్రాన్ హెట్మెయర్ ఆడాడు, ఆ బంతికి సింగిల్ తీసి పరాగ్ కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. అనంతరం 14వ ఓవర్ మొదటి బంతికి హెట్మెయర్ సింగిల్ తీసుకున్నాడు. ఆ తర్వాత రెండవ బంతికి రియాన్ పరాగ్ సిక్స్ బాదాడు. ఈ తీరుగా రియాన్ పరాగ్ ఆరు వరుస బంతులను సిక్సర్లుగా మలిచినా ఒకే ఓవర్‌లో కొట్టకపోవడంతో అరుదైన రికార్డు నమోదు కాలేదు. మరో బ్యాడ్ లక్ ఎంటంటే.. విరోచిత



ఇన్నింగ్స్ ఆడిన పరాగ్ సెంచరీ పూర్తిచేయకుండానే వికెట్ కోటల్పోయాడు. రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (45 బంతుల్లో 95, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. కనీసం జట్టు గెలిచినా అతడు హ్యాపీగా ఉండేవాడు. ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి అధికారికంగా తొలగిన రాజస్తాన్ రాయల్స్ కు ఇది ఊరట కలిగించేంది. చాలా మ్యాచ్‌లలో రాజస్థాన్ రాయల్స్ చివరి వరకు వచ్చి బోల్తా పడుతోంది. కోల్‌కత్తాకు ఆ మ్యాచ్ నెగ్గడం చాలా ముఖ్యం. చివరివరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్ లో ఒక్క పరుగు తేడాతో గట్టేక్కింది డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్.

# ఓడినా.. ఆదరిస్తున్నారు

## ప్యాట్ కమిన్స్



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు.
ఆశించిన ఫలితాలు సాధించకున్నా అభిమానులు ఆదరిస్తున్నారని చెప్పాడు.’మేము ముందుగా బౌలింగ్ చేస్తాము. మేము కొన్ని విషయాల గురించి చర్చించాము. ఇంకా పూర్తి ఆట ఆడలేదు. మా బేసిక్స్‌ను సవరించాలనుకుంటున్నాం. జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నరే. మాకు డీప్ బ్యాటింగ్ లైనప్ ఉంది. అభిమానుల మద్దతు అద్భుతం. ఆశించిన ఫలితాలు రాకున్నా.. ప్రేక్షకులు అండగా నిలవడం గొప్ప విషయం. మెరుగైన ప్రదర్శన చేసే ప్రయత్నం చేస్తాం.’అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.టాస్ గెలిస్తే తాము కూడా ముందుగా బౌలింగ్ చేసేవాళ్లమని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ తెలిపాడు. ‘మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. పిచ్ చూడటానికి బాగుంది.
వికెట్‌లో పెద్దగా మారే అవకాశం లేదు. మేం మెరుగైన లక్ష్యాన్ని నమోదు చేసి.. సన్‌రైజర్స్‌ను కట్టడి చేసే ప్రయత్నం చేస్తాం. టోర్నీలో ఇది చివరి దశ. కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# క్యాథరిన్ థెస్రాకు బంపర్ ఆఫర్

టాలీవుడ్‌లో అందం అభినయంతో ఆకట్టుకొనే గ్లామర్ హీరోయిన్ లో క్యాథరిన్ త్రెసా ఒకరు. 'చమ్మక్ చలో' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చి నానితో 'పైసా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరు అమ్మాయిలతో', 'రుద్రమదేవి', 'సరైనోడు' వంటి చిత్రాల్లో నటించింది. వరుస విజయాలతో దూసుకెళ్లిన క్యాథరిన్ తెరపై కనిపించి చాలాకాలం అవుతుంది. అవకాశాలు తగ్గడంతో సైలెంట్ అయిపోయింది. సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. ఇక తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ కొట్టేసింది..

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో మంచి ఫ్యామిలీ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మే లాస్ట్ వీక్ లో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఇక ముందు నుంచి వైరల్ అవుతున్నట్లు-గా మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఒకే అయిన విషయం తెలిసిందే. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఒకే అయ్యిందట. సెకండ్ హీరోయిన్ అయినప్పటికి చిరుతో ఒకటి రెండు పాటలు ఉండడోతున్నయట. అయితే ఇక్కడ క్యాథరిన్ చిరుకి సంబందించి ఓ వార్త వైరల్ అవుతుంది.. ఏంటీ- అంటే.. చిరంజీతో నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చిందట. 'ఖైదీ నెంబర్ 150' కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారట. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్‌ని తప్పించి కాజల్ అగర్వాల్‌ని తీసుకున్నారట. ఇక కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.



## తండ్రి కాబోతున్న వరుణ్ తేజ్

ప్రేమ పెళ్లి చేసుకున్ని మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి అందరికి షాక్ ఇచ్చారు. చాలా కాలంగా లవ్‌లో ఉన్నఈ జంట తమ బంధాన్ని సీక్రెట్ గా ఉంచారు. వరుణ్ తేజ్ - లావణ్య మధ్య ఏదో నడుస్తోందని మీడియా కోడై కూసింది. మెగా కాంపౌండ్‌లో లావణ్య త్రిపాఠి ఎక్కుగా కనిపిస్తుండటం.. మెగా -అల్లు కుటుంబాలలో ఏ శుభకార్యం జరిగినా పాల్గొనడంతో ఈ అనుమానాలకు తావిచ్చింది. ఇద్దరూ ఈ గాసిప్స్‌పై మౌనంగానే ఉన్నారు. కానీ మొత్తనికి తమ రిలేషన్‌పై మౌనం వీడిన వరుణ్ - లావణ్య పెద్దల అంగీకారంతో ఒకటయ్యారు. ఇక తాజాగా ఈ యంగ్ కపుల్స్ కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## కర్నాటక షూటింగ్ ముగించిన ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పుడే కనిపిస్తున్నాడు. ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీ-నటు-లను తీసుకుంటూనే ఉన్నారు.




## క్షమాపణలు చెప్పేసిన సోనూ నిగమ్



కొన్ని రోజులుగా సింగర్ సోనూనిగమ్ పేరు వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన కర్ణాటక ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. బెంగళూరులో జరిగిన కాన్సర్ట్‌లో ఆయన చేసిన కామెంట్స్‌పై 'కర్ణాటక రక్షణ వేదిక' బెంగళూరు సిటీ యూనిట్ అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ మొత్తం వ్యవహారంపై సోనూనిగమ్ క్షమాపణలు చెప్పారు. మొదట తన కామెంట్స్‌పై పూర్తి వివరణ ఇచ్చిన ఆయన.. తాజాగా మరో పోస్ట్‌లో కన్నడ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. సారీ కర్ణాటక.. నాకున్న అహం కంటే మీపై ఉన్న ప్రేమే ఎక్కువ అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ వ్యవహారంపై వారంలోగా ఇన్వెస్టిగేషన్‌కు హాజరుకావాలంటూ బెంగళూరు పోలీసులు గాయకుడికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు, సోనూపై 'కర్ణాటక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' బ్యాన్ విధించినట్టు- సమాచారం. ఏప్రిల్ 26న సోనూనిగమ్ బెంగళూరులో ఓ కాన్సర్ట్ నిర్వహించారు. ఆ వేదికపై ఆయన పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు.



## అనసూయకు ఫ్యామిలీ సపోర్ట్

అనసూయ భరద్వాజ్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లి తెరపై జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా ఎంట్రీ- ఇచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన అందం, అభినయంతో చెరగని ముద్ర వేసుకుని, తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇమేజ్ కాస్త తనకు వరుస సినిమా అవకాశాలు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పటి వరకు 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'ఖిలాడీ' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా పుష్ప 2, రాజాకార్ వంటి చిత్రాల్లో నటించింది. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు : పార్ట్ 1' చిత్రంతో అలరించబోతోంది. అలాగే వీటితో పాటు-గా 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' అనే చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే వ్యక్తి గతంగా అనసూయ చాలా స్ట్రాంగ్ అని చెప్పాలి. ఆమె వస్త్రధారణ పై ఎన్నో ట్రోల్స్ వస్తున్న ఎదుర్కొంటూ వారికి తగిన సమాధానం ఇస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఈ అమ్మడు కెరీర్ విషయంలో తన ఫ్యామిలీ సపోర్ట్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది..ఇలాంటి బట్టలు వేసుకుంటే ఇంట్లో వారు ఆమెను ఏం అనడం లేదా? అని కొన్ని ప్రశ్నలు సోషల్ మీడియా వినిపిస్తున్నాయి వాటి మీద మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించగా.. అనసూయ మాట్లాడుతూ.. 'ఇంట్లో భార్యగా, కోడలిగా, తల్లిగా, ఒక మహిళగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉన్నాను. అందుకే నా కుటుంబం మొత్తం నా వృత్తికి ఎంతో సహకరిస్తారు. నా భర్త సుశాంక్ భరద్వాజ్ తో తెరపై 15 ఏళ్ల వరకు నా కెరీయర్ ఉంటుందని ముందే పర్మిషన్ తీసుకున్నా. అనుమతి తీసుకున్న తర్వాతే టెలివిజన్ రంగంలో అడుగు పెట్టాను. ఇక డ్రెస్సింగ్ విషయంలో నేను నా ఫ్యామిలీ క్లారిటీగా ఉన్నాం' అంటూ చెప్పుకొచ్చింది.

